**ADIKAVI NANNAYA UNIVERSITY**
**UNIVERSITY COLLEGE OF ENGINEERING**
**RAJAMAHENDRAVARAM**

# Industry-Academia Interaction with Information Technology Association of Andhra Pradesh (iTAAP)

## Report

University College of Engineering understand the importance of bridging the gap between Academic organizations and Industries. An Industry-Academia interaction is organized by UCE of Adikavi Nannaya University, Rajamahendravaram on 21-09-2019 to better understand the needs of the industry and help guide students to make optimum career choices as well as upgrade skills to match the demands of the market.

The Information Technology Association of Andhra Pradesh (iTAAP) is the industry association for the IT, BPM and Electronics sectors in Andhra Pradesh. A not-for-profit organization funded by the industry, its objective is to foster growth and sustainable development of Information Technology (IT), IT Enabled Services and Electronics Industry in the state of Andhra Pradesh by working closely with the industry and the government.

iTAAP engages with Government on policy framework and design, enhancing growth, competitiveness and opportunities for IT, BPM and Electronics industry through enabling platforms and strategic partnerships. iTAAP is involved in professing corporate initiatives for integrated and inclusive development across diverse areas including corporate social responsibility initiatives, talent engagement and skill development, employee engagement, academic institution support, startup ecosystem development, to name a few.

The event was inaugurated by Dr V Persis, Principal, UCE in the presence of the Chief Guest Shri Margani Bharat, MP, Rajamahendravaram and was presided by Hon'ble Vice Chancellor Prof P Suresh Varma. Various representatives from iTAAP, including Mr. Indrajit, Mr RL Narayana and Mr. Kosa Raju interacted with the students.

Speaking on the occasion, the Chief Guest, Shir Margani Bharat promised to establish a software technology park in the premises of the University.

The event was followed by cultural programs from the students of University College of Engineering.

Paper Clips:

# 'నన్నయ'లో టెక్నాలజీ పార్కు ఏర్పాటుకు కృషి

**రాజమహేంద్రవరం ఎంపీ భరత్‌రామ్**

**రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం):** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. యూనివర్సిటీలో 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' (ఐటీఏపీ) సహకారంతో శనివారం నిర్వహించిన 'ఇండస్ట్రీ అండ్ అకాడమియా ఇంట్రాక్షన్ అండ్ కల్చరల్స్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఈ యూనివర్సిటీలో టెక్నాలజీ పార్కును ఏర్పాటు చేయడం ద్వారా అన్ని ప్రముఖ కంపెనీలు యూనివర్సిటీలో ఉంటాయన్నారు. తద్వారా గోదావరి జిల్లాల్లో ఐటీ రంగంపై ఆసక్తి ఉన్న యువతకు ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని చెప్పారు. దేశ, విదేశాలలో ఉన్న తెలుగు వారు కూడా మాతృభూమికి వచ్చి ఐటీ సేవలందించేందుకు యూనివర్సిటీ కేంద్రమవుతుందన్నారు. యూనివర్సిటీలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఏర్పాటు చేసేందుకు వీలుగా రెండెకరాల భూమిని కేటాయించి, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా, ఢిల్లీ వారికి ఇప్పటికే వివరాలు పంపించారని తెలిపారు. త్వరలోనే అనుమతులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని ఎంపీ చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్



విద్యార్థిని నృత్య ప్రదర్శన

ఐటీ కంపెనీల సీఈఓలు ఇక్కడికి వచ్చి విద్యార్థులతో మమేకం కావడం అభినందనీయమని వీసీ డాక్టర్ పి.సురేష్‌వర్మ అన్నారు. ఉద్యోగావకాశాలు మెరుగుపర్చుకునేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి, ఏ దిశగా ప్రయత్నాలు చేయాలనే విషయాలపై అవగాహన కలిగించడం హర్షణీయమన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐటీఏపీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఐటీ కంపెనీలలో ఉద్యోగావకాశాలపై విద్యార్థులు వెలిబుచ్చిన పలు సందేహాలను ఆయా కంపెనీల ప్రతినిధులు నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, ఐటీఏపీ అధ్యక్షుడు ఆర్‌ఎల్ నారాయణ, ప్రెసిడెంట్ డిసిగ్నేటర్ శ్రీధర్ కోశరాజు, వైజాగ్ వైస్ చైర్మన్ పి.సుధాకర్, అమరావతి చైర్మన్ ఇంద్రజిత్ అన్నే, గోదావరి చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ కుమార్ కురుకూరి, కన్వీనర్ శ్రీనివాస్ ద్రోణంరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

Sakshi-22-09-2019



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్

# గోదావరి ప్రాంతంలో ఐటీ పార్కు ఏర్పాటుకు కృషి

## రాజమహేంద్రవరం ఎంపీ భరత్‌రామ్

**నన్నయ విశ్వవిద్యాలయం:** గోదావరి ప్రాంతంలో ఐటీ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ పేర్కొన్నారు. ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(ఐటీఏపీ), నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా వర్సిటీలో శనివారం ఏర్పాటు చేసిన 'ఇండస్ట్రీ అండ్ అకాడమియా, ఇంట్రాక్షన్, కల్చరల్స్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సుమారు 45 ఐటీ కంపెనీల సీఈవోలు సమావేశానికి వచ్చారు. తద్వారా ఉభయగోదావరి జిల్లాల్లోని విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. నన్నయ వీసీ ఆచార్య సురేష్‌వర్మ మాట్లాడుతూ ప్రముఖ కంపెనీల సీఈవోలు విశ్వవిద్యాలయానికి వచ్చి విద్యార్థులతో మాట్లాడడం ద్వారా వారిలో ఉన్న అనేక సందేహాలు నివృత్తి అవుతాయన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగం ఎలా సాధించాలి.. ఇంటర్వ్యూలకు ఎలా సిద్ధం కావాలి.. తదితర అంశాలను ఐటీఏపీ అధ్యక్షుడు నారాయణ విద్యార్థులకు వివరించారు. ఐటీఏపీ గోదావరి రీజియన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి భావ వ్యక్తీకరణ, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను ఐటీఏపీ ప్రెసిడెంట్ ఎలక్ట్ శ్రీధర్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, ఐటీఏపీ విశాఖపట్నం రీజియన్ వైస్ ఛైర్మన్ పి.సుధాకర్, గోదావరి రీజియన్ వైస్ ఛైర్మన్ అనిల్‌కుమార్, కన్వీనర్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పెర్సిస్, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

Eenadu-22-09-2019